
"ఒసేయ్! సుం హా! త్వరగా లేచి చా వవే. అప్పుడే ఎంత పొద్దెక్కిందో చూడు. అయ్యో! న మతి మండా, నీకు చూ ట్టానికి చూపే ఉంటే నాకూ, నా బిడ్డకీ ఈ బండెడు ః కిరీ చెయ్యాల్సిన కర్మ ందుకు పడుతుందీ? ఆ పోయే మహాతల్లి నిన్ను కూ ా తీసుకుపోకుండా ా పాలిట పడేసి పోయింది. నీ ఆలనా పాలనా చూడలేక ఛ స్తున్నా" ప్రొద్దున్నే నిద్ర లేస్తూనే సుందరిని సాధించటం మొద లుపెట్టింది కాంతం.

**కథ**



"ఇక్కడున్నా పిన్నీ. అంట్లు తోముతున్నా" పెరట్లోంచి బిగ్గరగా చెప్పింది సుందరి.

"కళ్ళు లేకుండా చేసి ఆ ాయదారి దేవుడు కమ్మని గొంతిచ్చాడు ఈ ముదనష్టపు నికి" అని మనసులోనే అనుకుంది కాంతం.

అంతలోనే, "ఇంక అంట్లు తోమటం అవలేదా? మిగిలిన పనులన్నీ ఎప్పుడు తెములుతాయ్ దేబిరిగొట్టు మొహమా! ఊ..కానీ! కానీ!" అని విసుక్కుంటూ మంచం దిగి వంటింట్లోకి నడిచింది.

పెరట్లో తోమిన గిన్నెలు కడి ప్రక్కన పెడుతూ కూతు రికి సహాయం చేస్తున్న రామనా మనస్సు చివుక్కుమంది భార్య మాటలకి.

రయ్‌మని హాల్లోకి దూసుకొ ్చాడు రామనాథం.

"అప్పుడే తెల్లారిందీ నీకు. కష్టమో సుఖమో నువ్వు చెప్పిన పనల్లా చేస్తూనే ఉందిగా. ఇంకా ఎందుకే ఆ అవిటి దాన్ని ఆడిపోసుకుంటావు?" ఃరుగా అన్నాడు రామ నాథం.

భర్త మాటలకి అగ్గిమీద గుగ్గిలమైపోయింది కాంతం.

వంటింట్లోంచి హాల్లోకి వస్తూ "చాలు, చాల్లెండి మీ మాటలు, మీ ముద్దుల కూతురు కళ్ళు లేని కబోది అదేం చేసి పెడుతుంది నాకు పనులు తేరగా తిని కూర్చోటం తప్ప, నేనూ, నా కన్న కూతురే ఃట్లో పనులన్నీ చేసుకుం టున్నాం" అని భర్తమీద విరుచు పడింది కాంతం.

"నీ మాదిరిగా నాకు పక్ష ్త బుద్ధి లేదు. నాకు ఇద్దరు కూతుళ్ళూ ఒకటే" అన్నా ు రామనాథం.

"కనిపిస్తూనే ఉందిగా మీ ధ్ధి. ఇంకా చెప్పడమెం దుకూ? నోరుంది కదా అని.." ాట పూర్తి చెయ్యకుం డానే విసవిసా వంటింట్లోకి వెళ్ళిపో యింది కాంతం.

గతంలో అయితే భార్య మా ల్ని తీవ్రంగా ఖండించి ఉండేవాడే రామనాథం. కాని, ఇలా చెయ్యటం వల్ల ప్రయోజనం లేకపోగా కాంతం మ ంత మూర్ఖంగా మాట్లా డుతుందనీ, సుందరిని సాధిస్తుం నీ ఈ పదిహేనేళ్ళలో బాగానే తెలుసుకున్నాడు రామనా ం. అందుకే షర్ట్ వేసు కుని కిక్కురుమనకుండా బైటకి వె పోయాడు.

కళ్ళు లేకపోయినా ఎవరి స యం లేకుండానే తన పనులన్నీ తానే చేసుకుంటుంది సు దరి. అంతటితో ఆగిపో కుండా అంట్లు తోమటం, బట్టలు ఉతకటం చేస్తూ సవతి తల్లికి పనిభారం తగ్గిస్తూనే ఉంటు ి. అయినా సుందరిని ఆడిపోసుకోవటం కాంతంకి అలవా పోయింది.

"ఆమె కాకపోతే మరెవరు తిడతారు నన్ను. తిట్టినా కొట్టినా ఆమె నా పిన్నే కదా!" అని సర్దుకుపోవటం సుందరి ంచి మనసుకు అలవాటైపోయింది.

ఇంట్లో ఏ మూలన ఏ వస్తువుందో సుందరికి కచ్చితంగా ెలుసు. రెండు చేతుల్నీ గాలిలో ఆడిస్తూ, దారికడ్డంగా ఉన్న వస్తువుల్ని చాకచక్యంగా తప్పుకుంటూ నడుస్తుంటే ఆమె తెలివికి ఒక పక్కన పొంగిపోతూనే, మరో పక్క ఆమెకి చూపులేదని గుర్తొచ్చి కుంగిపోతుంటాడు రామనాథం.

వంకీలు తిరిగిన ఉలకట్టు, కోటేరేసిన ముక్కు, నవ్వితే సొట్టలు పడే బుగ్గలు, పొందికైన శరీరం, పసిమిరంగు దేహ చ ్ఛయ...చూట్టానికి అప్సరసలా ఉంటుంది సుందరి. అందంతోపాటు అణకువా, తెలివీ, కోయిల కంఠం ఇచ్చి, "న్ని ఇచ్చేసానేమిటీ? నీకు?" అని అసూయ కలిగి ఆ దేవుడు సుందరి చూపుని లాగేసుకున్నాడేమో అనిపిస్తుంది అందరికీ.

★★★

బట్టలన్నీ ఉతికేసి, స్నానం చెయ్యటానికి బాత్‌రూంలోకి వెళ్తోంది సుందరి.

"అక్కా! అక్కా! ఒక్కక్షణం.." అంటూ గబగబా వచ్చి సుందరికి కాఫీగ్లాసు అందించింది హరిత.

సుందరి క్షణంలో కాఫీ తాగేసి, గ్లాసు కడిగి హరితకిచ్చే సింది.

"స్నానం చేసి వస్తానుండి" అంటూ బాత్‌రూంలోకి పోతున్న సుందరిని చెయ్యిపట్టుకుని ఆపింది హరిత.

"ఏంటి హరితా! ఏం కావాలి?"

"మరేం లేదక్కా. చిన్న సందేహం. తీరుస్తావా?" అడి గింది హరిత.

"ఏంటమ్మా అది. త్వరగా అడుగు" అంది సుందరి.

"అక్కా! నువ్వు ఏం అనుకోవుగా?" అంది హరిత.

"ఏమీ అనుకోనుగా, అడుగమ్మా" తలు నిమురుతూ అంది సుందరి.

"అక్కా! అందరూ నీ పేరుకి తగ్గట్టే నువ్వు అందంగా ఉంటావంటారు. మరి..నాకెందుకివ్వలేదు నీలాగా అందం! చెప్పక్కా!" అడిగింది హరిత.

హరిత అమాయకత్వానికి సుందరి ాలే సింది.

"హరితా! నువ్వూ అందంగానే ా వమ్మా!" హరిత చెంపలు నిమురుతూ సుందరి.

"లేదక్కా! నువ్వు అబద్ధమాడుతున్నావ్" మూతి పెట్టుకుని అంది హరిత.

"నేను నిజమే చెబుతున్నాను హరితా!"

"నువ్వు నన్ను చూడలేదుగా. నీ మాటల్ని నమ్మాలి అక్కా?" అంది హరిత.

హరిత మాటలకి సుందరికి కోపం రాలేదు.

"హరితా! అందరూ అందాన్ని కళ్ళతో చూస్తారు. మనసుతో చూస్తాను. శరీరం బాగుంటే సరిపోదు. బాగుండాలి. శరీరా అందం వయసు తుంటే తరిగిపోతుంది. సుకున్న సౌందర్యం వయసుతో లేకుండా పెరుగు ఉంటుంది. అసలు అందమంటే అదే! సిందా చెల్లెలా!" అంది సుందరి.

సుందరి మాటలు సరిగా అర్థం కాలేదు హరితకి. అందుకే మళ్ళీ అడిగింది.

"అయితే, నేను అందంగా ఉన్నానా అక్కా?"

"హరితా! నీ మనసు మంచి గంధంలా చల్లగా, పువ్వులా తెల్లగా వుంటుంది. అందుకే నా మనసుకి చాలా అందంగా కనిపిస్తావు. ఇంక నేను బాత్‌రూంకి వెళ్ళొచ్చా?" అంది సుందరి.

"సరే! ఇంక వెళ్ళు" అని ఇంట్లోకి వెళ్ళిపోయింది హరిత.

వయసుతోపాటు బుద్ధి పెరగని హరితంటే సుందరికి వల్లమాలిన ప్రేమ. తన మీద ఎవరైనా జాలి పడితే తట్టుకో లేని సుందరికి చెల్లెలిమీద ఆకాశమంత జాలి.

★★★

సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికొస్తూనే "కాంతం రేపుసాయంకాలం హరితని చూట్టానికొస్తున్నారు" అని భార్యకి చెప్పాడు రామనాథం.

భర్త మాట వింటూనే పొంగిపోయింది కాంతం.

క్షణంలో కాఫీ కలిపి తెచ్చింది భర్తకి.

మర్నాడు సాయంత్రం అయిదింటికల్లా పెళ్ళి చూపులు జరిగిపోయాయి. హరితకి ఇది పన్నెండో పెళ్ళి చూపుల తతంగం.

"డిగ్రీ కూడా పూర్తి చెయ్యని అమ్మాయి మాకెందు కండీ" అని కొన్ని సంబంధాలు తప్పిపోతే, "అందం లేదు ఉద్యోగమూ లేక కోరినంత కట్నమూ ఇవ్వలేకపోతే ఆ పిల్లని కనడమెందుకండీ" అనే నిష్ఠూరంతో మరికొన్ని సంబం ధాలు కుదరకుండా పోయాయి.

హరితకి ఎప్పుడు పెళ్ళి చూపులు జరిగినా ఆ తంతు పూర్తయి, వచ్చిన వాళ్ళు తిరిగి వెళ్ళిపోయేంత వరకూ పెరట్లో ఉన్న స్టోర్‌రూంలో ఉండటం సుందరికి కాంతం



విధించిన శిక్ష.

పిన్ని మాటని జవదాటని సు వరి అందరూ వెళ్ళిపోయిన తర్వాత స్టోర్‌రూంలోంచి బై ికొచ్చింది..రేడియోలో వస్తున్న 'శిలలపై శిల్పాలు చెక్కి ూ' సినిమా పాటకి ొంతు కలుపుతూ. ఆ పాటంటే స ందరికెంతో ఇష్టం.

''ముందు ఆ రేడియో క య్. నీకు తోడు ఆ రేడియో ఒకటి. ఇవన్నీ త్వరగా తో సెయ్'' అంటూ కాఫీ కప్పులూ, టిఫిన్ ప్లేటులూ పంపుక ద పడేసింది కాంతం.

''నిజమే! నాకు తోడు రేడియె లో పాటే. ఆ తోడే లేక పోతే నేనేమైపోయేదాన్నో'' స్వగతం అనుకుంది సుందరి.

రేడియో ఆఫ్ చేసి వచ్చి క్షణ ో అంట్లు తోమి కడిగేసింది సుందరి.

అంతలో రామనాథం చుట్టం చూపుగా తనింటికొచ్చిన చిన్న నాటి స్నేహితుడు చలపతిని వెంటబెట్టుకుని పెరట్లోకి వచ డు.

'సుందరీ! ఇలా రా!'' అని పిలిచి, ''చలపతీ! ఇద గో మా పెద్దమ్మాయి సుందరి'' అని సుందరిని చలపతికి ిరిచయం చేశాడు రామనాథం.

''చిదిమి దీపం పెట్టుకోవచ్చురా రామూ! నీ కూతుర్ని చూ ్తుంటే చచ్చిపోయిన నీ భార్య కావేరిని చూస్తున్నట్టే ఉం రా. నాకో కొడుకుంటే సుందరిని నా కోడలిగా చేసుకునే వాణ్ణి. ఆ అదృష్టం నాకు లేదు. పూర్ ఫెలో'' అన్నాడు చలపతి.

''నా చిట్టితల్లి మీద నువ్వు కూడా జోకులేస్తు వురా?'' బాధగా అన్నాడు రామనాథం.

''ఛ! ఛ! ఏమిట్రా నువ్వు మాట్లాడేది? సుందరి మీ జోకులేస్తున్నానా? సుందరి నీకే కాదు నాక్కూడా కూ రేరా. కూతురిమీద ఎవరైనా జోకులేస్తార్రా? అయినా సు రికేం తక్కువని బాధపడుతున్నావు నువ్వు? చూపొక్కటే లేనిదానికోసం బాధపడకుండా ఉన్నదాంతోనే జీవితం అత్యున్నత స్థానానికి చేరవచ్చని ఎందరో మహానుభావు రుజువు చేశారు. అయితే, అందుకు కృషి, పట్టు కావాలి. మన సుందరి కూడా భవిష్యత్తులో మనమం

**డి.శ్రీనివాస దీక్షితులు**

గర్వించదగ్గ గొప్ప గాయని అవుతుందిరా'' అన్నాడు ఆవేశంగా చలపతి.

''నమస్కారం అంకుల్. మిమ్మల్ని గురించి ఎప్పుడూ చెబుతుంటారు నాన్న. మీరు రాసే ఉత్తరాలన్నీ నాకు చదివి వినిపిస్తుంటారు. అవునూ ఆంటీ ఎలా వుందా? మీ బిజినెస్ ఎలా ఉంది?'' ఎంతో చనువుగా చలపతి యోగక్షేమాలడిగింది సుందరి.

''నువ్వు బాగున్నావా అమ్మా! కాలం మా ఇద్దరి స్నేహం ముందు ఓడిపోయిందమ్మా! శరీరాలు వేరైనా మా ఇద్దరికీ ఒకటే మనసు. మీ అమ్మ కావేరి చనిపోగానే నిన్ను తీసుకెళ్లి పెంచుకుందామనుకున్నాను. ఆంటీ కూడా వచ్చి ''అన్నయ్యా! సుందరిని నా కన్నకూతురిలా చూసుకుంటాను'' అని అడిగింది. అప్పుడు మీ నాన్న ఏమన్నాడో తెలుసామ్మా?...'' అని కాసేపు చెప్పడం ఆపాడు చలపతి.

''ఏమన్నారు అంకుల్?'' అడిగింది సుందరి.

''ఒరేయ్ చలపతీ! నా కావేరిని ఈ నలుసులో చూసుకుని బతుకుతాన్రా. నా చిట్టితల్లిని నాకు దూరం చెయ్యకురా. ఆ ఆనందం కూడా నాకు లేకుండా చెయ్యకు, అని భోరున ఏడ్చేశాడమ్మా మీ నాన్న. ఏమేం చెప్పలేక వెళ్లిపోయాం. తర్వాత తరచుగా కలుస్తుంటున్నా మళ్లీ ఆ ప్రస్తావన నేను మీ నాన్న దగ్గర తీసుకురాలేదు'' వివరించాడు చలపతి.

''చలపతీ! తగిన అవకాశాలు లేక సుందరికి పెద్ద చదువులు చెప్పించలేకపోయాను. కాని సుందరి రేడియో పాటలు వింటూ స్వయంకృషితో సంగీతం నేర్చుకుంది. ఎంతో చదువు చదువుకుంది. ఇప్పుడేం చేయాలో నాకు తోచటం లేదురా'' విచారంగా అన్నాడు రామనాథం.

''పోనీ...సుందరిని నా వెంట పంపిస్తావా?'' అడిగాడు చలపతి.

''సుందరికి ఇష్టమైతే నాకేం అభ్యంతరం లేదు'' అన్నాడు రామనాథం.

''సుందరీ! నాతో వస్తావామ్మా?'' అడిగాడు చలపతి.

''నాన్న పంపితే వస్తాను అంకుల్'' అంది సుందరి.

''రామనాథం! రేపు ఉదయం వచ్చి సుందరిని నా వెంట తీసుకువెడతాన్రా'' అని చెప్పి వెళ్లిపోయాడు చలపతి.

కూతుర్ని వదిలి ఉండడం కష్టంగా అనిపించినా చలపతి దగ్గరైతే ఆమెకి మంచి భవిష్యత్తు ఉంటుందని మనసుకి సర్ది చెప్పుకున్నాడు రామనాథం. ఆరోజు రాత్రి చాలా సేపటివరకూ అతనికి నిద్రపట్టలేదు.

మర్నాడు రామనాథం నిద్రలేచేసరికి బాగా పొద్దెక్కింది. అప్పటికే బట్టలు సర్దుకుని ప్రయాణానికి సిద్ధమయింది సుందరి. పొరుగూరిలో తన పొలం వ్యవహారాలన్నీ చూసుకుని టాటా ఇండికాలో వచ్చాడు చలపతి. సుందరిని వెంటబెట్టుకుని హైదరాబాదుకి వెళ్లిపోయాడు.

చలపతికి హైదరాబాదులో పెద్ద రికార్డింగ్ కంపెనీ ఉంది. దానిపేరు 'సురభి రికార్డింగ్ కంపెనీ'. ఆ కంపెనీ క్యాసెట్స్‌కి మంచి మార్కెట్ ఉంది. అందుకే సురభి రికార్డింగ్ కంపెనీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. చలపతికి సొంత ఊరిలో పదెకరాల మాగాణి ఉంది. కోనసీమలో యాభై ఎకరాల కొబ్బరితోట ఉంది. మాగాణి తండ్రి నుంచి సంక్రమించిన ఆస్తి. కొబ్బరితోటేమో తాను ఆర్జించింది. హైదరాబాదులో ద్రాక్షతోట ఉంది. అది ఈమధ్యనే కొన్నాడు. ఇంత సంపద ఉన్నా పిల్లల్లేని కొరత అనుక్షణం చలపతిని వేధిస్తూనే ఉంది.

ఏడాదిపాటు మంచి గాయకుల దగ్గర సుందరికి సంగీతంలో శిక్షణ ఇప్పించాడు చలపతి. సంగీతంతోపాటు వ్యవహారానికి సరిపడా చదువు కూడా చెప్పించాడు సుందరికి. ఏది చెప్పినా ఇట్టే అల్లుకుపోయేది సుందరి.

ఒకరోజు...

''సుందరీ! నీ పాటల్తో ఒక ఆల్బమ్ రిలీజ్ చెయ్యాలనుకుంటున్నాను'' అన్నాడు చలపతి.

''మీ ఇష్టమే నా ఇష్టం అంకుల్'' అంది సుందరి.

నెలరోజుల్లో సుందరి పాటల ఆల్బమ్ రిలీజ్ అయింది. వారం రోజుల్లోనే క్యాసెట్స్ అన్నీ అమ్ముడైపోయాయి. వాటికి కనీవినీ ఎరగని ఆదరణ లభించింది. ఆమెకు ఎంతోమంది అభిమానులు ఏర్పడ్డారు.

ఉదయ సంధ్యాకాల కాంతుల్లో, విరిసే ప్రశాంతత, కోయిల గొంతులో చిందే మాధుర్యం, కొండ కొమ్ము నుంచి జాలువారే సెలయేళ్ల నిసర్గ సౌందర్యం, సాగరతరంగాల పరుగులు తీసే చైతన్యం, జీవనదుల అలల లయవిన్యాసం సుందరి గొంతులో గూడు కట్టుకున్నాయని పత్రికలన్నీ ముక్తకంఠంతో ప్రశంసిస్తుంటే చలపతి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ఆ ఆనందాన్ని ఫోను ద్వారా రామనాథంతో పంచుకుంటూనే ఉన్నాడు.

సుందరి సంపాదిస్తున్న కీర్తి, డబ్బు కంటే ఆమె ఆనందంగా ఉందనే విషయమే రామనాథానికి ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తోంది. ఆమె జీవితానికి ఒక పరమార్థం దొరికిందని ఆయన ఎంతగానో పొంగిపోయాడు. కాని...ఆయన మనసుపొరల అట్టడుగున సుందరికి పెళ్లి చెయ్యలేకపోయానే అన్న ఒక వేదనాశకలం కదులుతూనే ఉంది. ముల్లులా గుచ్చుకుంటూనే ఉంది. ఆ బాధని ఎవరితోనూ పంచుకోలేదు రామనాథం. తనలో తానే కుమిలిపోతుంటాడు తల్చుకుని.

హరితకి సంబంధం కుదిరింది.

పెళ్లికొడుకు అమెరికాలో కంప్యూటర్ ఇంజనీర్. సెలవులు లేని కారణంగా పదిహేను రోజుల్లో పెళ్లి తతంగమంతా పూర్తి కావాలని, పెళ్లి కాగానే అమ్మాయిని అమెరికా పంపించాలని వియ్యంకుడు షరతు పెట్టాడు. మంచి సంబంధమనీ, కట్నం తక్కువనీ అన్నింటికీ అంగీకరించి వెంటనే ముహూర్తం పెట్టించాడు రామనాథం.

రంగరంగ వైభవంగా హరిత పెళ్లి జరిగింది. రామనాథం వద్దంటున్నా వినకుండా పెళ్లి ఖర్చంతా సుందరే భరించింది.

కాలచక్రం గిర్రున తిరిగింది.

పదేళ్లు ఇట్టే గడిచిపోయాయి.

సుందరి విదేశాల్లో కూడా కచేరీలు చేసే స్థాయికి ఎదిగింది. అన్ని దేశాల్లో ఆమెకు అభిమానులు ఏర్పడ్డారు. తాను పాటలు పాడి సంపాదించిన డబ్బంతా వెచ్చించి 'మనోనేత్రం' నిర్మించింది సుందరి. ప్రాథమిక విద్య నుంచి కళాశాల స్థాయి వరకూ అంధులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు అందులో ఉన్నాయి. క్యాంపస్ అంతా రకరకాల చెట్లతో పచ్చగా ఉంది.

మనోనేత్రంలోకి ప్రవేశించిన అంధులెవ్వరైనా తమకి చూపులేదనే విషయమే మర్చిపోతారు.

సుందరి, చలపతి, రామనాథం కలిసి మారుతీ వ్యానులో మనోనేత్రం ముందు దిగారు. సుందరి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆఫీసు రూంలోకి వెళ్లింది. అక్కడ మేనేజర్‌ని అడిగి ఆరోజు వ్యవహారాలన్నీ తెలుసుకుంది. తర్వాత తన రెస్ట్ రూంలోకి వెళ్లి కూర్చుంది. చలపతి, రామనాథం కూడా వచ్చి ఆమెకెదురుగా కూర్చున్నారు.

''అంకుల్! మీ మూలంగానే నా జీవితానికి ఒక పరమార్థం లభించింది. నా లక్ష్యం కూడా నెరవేరింది. మీకు నా జీవితమంతా రుణపడి ఉంటాను'' అంది సుందరి ఉద్వేగంగా.

''అంత పెద్ద మాటలు వద్దమ్మా సుందరీ! నువ్వు కాక నాకింకెవరున్నారు చెయ్యటానికి? అందుకే నిన్ననే నా ఆస్తంతా నీ మనోనేత్రానికే రాసేశాను తల్లీ! నువ్వు నా కూతురివే సుందరీ! నా కోరికొకటి తీరుస్తావా తల్లీ?'' సంశయిస్తూనే అడిగాడు చలపతి.

''అంకుల్! మనోనేత్రం మీద మీ అభిమానానికి థాంక్స్. మీ కోరికేంటో చెప్పండి?'' అడిగింది సుందరి.

''నీ పెళ్లి చూడాలని ఉందమ్మా!'' అన్నాడు చలపతి.

రెండు క్షణాలు మౌనంగా ఉండిపోయింది సుందరి.

''అంకుల్! మీ కోరిక తీర్చలేకపోతున్నందుకు మన్నించండి. చిన్నప్పటినుంచీ నాకా కోరిక లేదు. ఇలా ఈ అంధుల సేవలోనే నా జీవితమంతా గడిచిపోనివ్వండి. మీ మాటకి తలొగ్గి నేను పెళ్లి చేసుకుంటే నేను, నా పిల్లలు అనే స్వార్థం నా ఆదర్శాన్ని సమూలంగా మింగేస్తుంది. అందుకే అంకుల్ ఈ జన్మకి నాకీ బంధం చాలు! మరో బంధం వద్దు'' అంది స్థిరంగా సుందరి.

చలపతి, రామనాథం ఆమె ఆదర్శాన్ని మనసులోనే అభినందించారు.

★

